హపరాధ పరిశోధన

# గవరయ్యా మావఁ గోర ప్రతిగ్నె

టి. వి. శంకరమ్

ఏమిటో గబులుగాఉంది. ముందు గురించి తల్చుకుంటే హాందకారభందురంగా, క్లూలు లేని కేసల్లే వుంది. ఏంజరగబొయ్యేదీ తెలియటల్లా!

భద్రంగాడు నామీద రెండురోజుల్నించీ మహా గుర్రుగా ఉన్నాడు. నన్ను గురో అంటంకూడా మానేశాడు. వాడికి ఎగస్ట్రాకేషాలమీద మోజు ఏంపోలేదు. మొన్నట్నించీ రోజూపోయి వేషా లేస్తున్నాడు.

"చేతిలో కాసీ లేకపోతే చచ్చేదెట్టా?" అనీ, "పోనీ కేసులన్నా ఉంటే అనుకోవచ్చు!" అనీ, "మనమూ డిటెక్టివ్వులమే! అడగక్కల్లా!" అనీ వాడు చాలా కఠినంగా మాట్లాడుతూవచ్చాడు.



వాడనకపోతే మటుకి నాకు తెలీదు గనకనా? ఏ బుద్ధినున్నానో, మొన్న సరే పొమ్మన్నా. తెల్లారుజామునే లేచివెళ్ళి రాత్తిరికి తిరిగొచ్చాడు. మళ్ళీ నిన్న బయలు దేరాడు. "ఏంట్రా?" అంటే, "కంటిన్యూటీలే!" అన్నాడు. ఆ కంటిన్యూటీ ఏంటో, అదిఎంతకాలం ఉంటుందో నాకైతే తెలవదుగాని, వాడివాళ మళ్ళీ బయలుదేరాడు.

వాడిచ్చిన చిల్లర డబ్బులు జేబులో వేసుకుని అట్టా కాఫీహోటలుకల్లే వెళ్ళా.

"అడుగోరోయ్ కేయాస్!" అన్నాడొకడు. అందరూ ఘొల్లున నవ్వారు. నన్ను చూసి మెచ్చుకుంటున్నారనుకున్నా.

"వొండ్రఫుల్! అమోహాం!" అని ఎవడో అన్నాడు. మళ్ళీ అందరూ చప్పట్లుకొట్టి నవ్వారు.

అప్పటికీ నాబుర్ర సరయిన గాట్నపళ్ళా. నేనూ నవ్వా!

"ఏవయ్యోవ్ ఎగస్ట్రా డిటెక్టివ్? కొత్తకేసులేం పట్టలా?" అన్నాడొకడు నాకేసి తిరిగి.

"రెండు క్లూ లివ్వరా!" అన్నాడు ఇంకోడు.

ఆటే చూడగా వాళ్ళ ధోరణి అంత మరియాదగా తోచలా నాకు. అందరు డిటెక్టివ్వులనూ ఇట్టాచూస్తారా? పిస్తోలుపెట్టి పీకెనులిమెయ్యరూ? ఒకచిన్న పిస్తోలయినా లాకపోమట్టేగా నేను వీళ్ళకింత తేలికయిందీ?

వాళ్ళ కళ్ళల్లోకి కఠినంగా చూశా.

"అమ్మోవ్! అంతకుల్ని చూసినట్టు చూస్తున్నాడ్రోయ్!"

"అలవాటే గంగాదరా?"

"ఎంతమంది అంతకుల్ని పట్టావు హాపరాధ పరిశోధకా?"

ఇట్టాతలా ఓ కూతా కూశారు. ఇడ్డిన్నూ నాకు మింగుడుపడ్డా, కాఫీమింగడుబడ్డా ఎంతోట్టు పడితే అంత తోట్టు. నేను చివాల్న లేచి నిలబడి, "మీరంతా ఆ డిటెక్టివుగాళ్లకి యేజెంట్లని నేను తెలుసుకోగలిగిన సంగతి మీరు మరచిపోతున్నారు. ఈ కేయాస్ తేడాకా మీరు ఇవ్వాళ గాకపోతే రేపైనా చూడకపోరు. నవ్విన నాపచేనే పండుతుంది. నాక్కూడా ఒక హీల్‌మాన్ కారు రాకపోదు. నేను కూడా అక్కడికీ ఇక్కడికీ దూసుకుపోకపోను. ఒప్పుకుంటా, నాకు మేడమీద గదుల్లేవు. టెలిఫోను లేదు. కాని వస్తయి! తొందరపడకండి!...ఎంతమంది అంతకుల్ని పట్టానని అడుగుతున్నారు? పట్టా పట్టటానికి శానామందిని పట్టా! వాళ్ళని కంబం ఎక్కించ లేదంటే ఎందుకెక్కించలేదూ? పోలీసులు నా సహాయం కోరటంలేదు. ఒక్క ఏసీగాని డీసీగాని నన్ను ట్రంకుచేసిన పాపాన పోలేదు. అందరూ ఆ మిగిల్న డిటెక్టివులనే ఆలాప్ చేస్తున్నారు. ఇదంతా కుట్ర! నాకు తెలుసు. కాని ఈ కేయాస్ ఇక వూరుకోడు.

పోలీసులు ట్రంకుచేసినా చెయ్యకపోయిరా అంత తుల్ని వెంటబడి తరిమి తరిమి కొడతాడు. కంబా లెక్కిస్తాడు! సూస్కోండి కేయాన్ తడాకా! కాస్కోండి కేయాన్ దెబ్బ!" అంటూ సహం తాగిన కాఫీ, సహం తిన్న యిడ్లీ వొదిలేసి బయటి కొచ్చేశాను.

"కేయాన్ బాబూ?"

వెనక్కు తిరిగి చూశా. అంతయెత్తూ, అంత పొడుగూ, అంత సన్నమూ, అంత లావూ, అంత ముసలీ, అంత పడుచూ కానివాడొకడు ఒక కాలు కొద్దిగా లాగుతూ నన్ను కలుసుకోవటానికి వస్తు న్నాడు.

"ఏంటి?" అన్నాను, ఆ మనిషిని దగ్గిరికి రానిచ్చి.

"మీ యింటిదాకా వస్తావద. కాలు కాస్త జవికింది – బస్సునించి అరిజెంటుగా ధిగటంలో. వెనకటి లాగవంలేదు దేహానికి."

"బస్సులోంచి అంత అరిజెంటుగా ఎందుకు దిగవలిసొచ్చిందో తెలుసుకోవచ్చా?" అన్నాను.

"ఆఁ, ఏఁవుండదిలే! కుర్ర కొర్నాసి లటిక్కిన పరుసు తీసి నా చేతికందిచ్చాడు. 'హోల్డాన య్యోవ్ సెఁవుడెట్టా?'అంటూ దిగేశా 'సచ్చాడు, సచ్చాడు'అన్నారంతా కాలు కొంచెం జఁవికింది."

వాడు చెప్పింది నాకేమీ అర్థంకాలేదు. కాని వివరంగా అడిగి తెలుసుకునేటంత ఉత్సాహంలేక పోయింది.

"సెప్పొచ్చిందేఁవంటే నువ్వంత మనసు కట్ట పెట్టుకోవాల్సిన పనేంలా!" అన్నాడు.

"అదెట్టా?" అన్నా.

"ఈ వూళ్లో ఒక్క డిటెక్టివు నా కొడుక్కి కారులేదు, నే సెబుతున్నా యినుకో!"

"ఒక్క—" నానోట మాటరాలేదు. చివరకు, "అబద్ధం!" అనిమటుకు అనగలిగా.

"ఇదుగో, మనసేద్దెబ్బతిననిడిటెక్టివు ఈఊళ్లో లేడనుకో. ఓసారి ఒక పెద్ద డిటెక్టివు పాకెటి కిక్కజేశా!"

"నిజం!"

"మొత్తం! సుబతాగా! బస్సెక్కాడు. టిక్కెట్టు కొనాలంటే అణా ఉందనుకున్నావా? దిగెల్లి పోయాడు! పక్కనే నిలబడ్డున్నా!"

"ఒక్క క్లూకూడా లేదా?"

"ఇంకా కులూ లేంది, కులూలు? అయిన్నీ ఇంటికాడ సొరుగులో సూసుకోవలిసిందే. పరు సులో ఏం తొమ్మిదిరూపాయల పైసిఁకుండది. కొంత కండగటరుకిచ్చా. మనోడే లే!"

"అంతమంచి డిటెక్టివు అయ్యుండడు," అన్నా.

"కాదూ? మోతుబరంటే నమ్మ. ఆయ్, అట్ట మీన రంగులబొమ్మ గుద్ది అట్టా యిసిరేత్తే పన్నెం డేలు జెల్లార్సిందే! యేంటనుకున్నావ్? మారాజు పాత్తవాసి అంత మంచిది గాదన్నమాటేగాని పెద్ద సెయ్యి గదూ?"

"అబ్బా!"

"నెలకి మూడు కేసులకు సచ్చు లేదంటేనమ్మ."

"నన్ను చూసి అంతా నవ్వుతున్నారు. నాగతి ఇట్టా రాసుంది."

"రాసే మొగోడుంటే ఇట్టైందుకుంటావంటా! అది లేకేగా?...అయిందా, ఆ యింకో డిటెక్టి వుండాడు ఆయన పేరేందో వుండె. సైకిలెక్కి దిరుగుతాడు."

"ఛీ. ఛీ! సైకిలెక్కి తిరిగే డిటెక్టివు ప్రపం చంలో ఎక్కడా లేడు."

"లేడూ? ఏఁవొడ్డుతా? ఆయన డిటెక్సన జేయడు. అయితేం? ఆయనకింద మోతడిటెక్టివు లుండారు. అదీ పెద్ద కాతాయే. కాని సడీ సప్పిడీ లేకుండా సాగిపోతోంది. మరి నువున్నా వనుకో. నీ దారే య్వేరు. నీ తరా యేరు. నీదంతా గమ్మత్తు యెవారం. ఆ డిటెక్టివులతో యిట్ట మాట్టాడతా వనా? ఒక్కనాటికి!"

"చూడు, మాఁవా? నీపేరేమిటి?" అన్నాను.

"నన్ను గవరయ్యంటార్లే, అల్లుడా! అట్ట కూసుందామా? నీకో సిన్న గమ్మత్తు చెప్పాలె."

ఇద్దరం కూచున్నాం.

"మల్లీ ఏ ఇనస్పెక్టరుతోనన్నా అనేవు?"

"నేను డిటెక్షన్ చేసిన రహస్యాలయితే చెబు తానేమోగాని నీఅంతట నువు చెప్పేవి నేనెందుకు చెబుతానూ? నాకామాత్రం నీతిలేదా?" అన్నాను.

"అదీ మాట! నువు నాకు నచ్చావల్లుడా. సూడో, ఓ పాలి యీ డిటెక్టివు లందర్నీ గడ్డి కరిపించా. చెప్పుకుంటారేమో సూడు! ఆళ్ళెందుకు సెప్పుకుంటారూ?"

"ఏమిటి, మాఁవా? చెప్పవ్?"

"నువ్వు విరుద్దిలోకి రావలసినోడివి గనక నీకు కొంచెం కేడిల యిసయం తెలిసుంటం మంచిది. అది నా గొప్పకేసనుకో."

"ఏం జేశావేంటి?"

"మళ్ళీ అదీ గిదీ యెందుకూ? అంతకం జేసేశా!"

"ఎందుకట్లా?" అన్నాను. నాకు కాళ్ళూ చేతులూ చల్లబడ్డట్టయింది.

"ఎందుకంటావేం టల్లుడా? ఈళ్ల డిటెక్టను పస ఏందో తెలుసుకోటానికే! ఈ డిటెక్టివు నవ ల్సన్నీ ఇంకెందుకెట్టా?"

అది నిజమే! అందులో తప్పులేదు."

"సూడో, ఆ అంతకానికి ఎంత శ్రమపడ్డానని! ఇంత ఖురద తీసుకున్నా?"

"దేనికీ?"

"దేనికేంటి? బూడుసులకు రాసుకోటానికి! అంతకం జరిగినచోట గురుతులెయ్యొద్దూ?"

"అబ్బా!"

"సూడో, ఇంత రంగు తీసుకున్నా."

"ఎందుకూ?"

"ఎందుకా, యేలిముద్దర్లు శవంనిండా గోడ ల్నిండా యెయ్యటానికి."

"అయ్?"

"అయ్! అయిందా? సూడో, ఒక డబ్బా సిగి రెట్లు తీసుకున్నా!"

"ఆటితో ఏం పనీ?"

"సిగిరెట్లు కాల్చి అంతటా నుసిరాల్చి పిక్కెలు చుట్టూతా పడెయ్యటానికి!"

"అబ్బా! అన్ని క్లూలే!"

"కులూాలన్న కులూలా, అల్లుడా? సూడో ఇంత పొడుగు యేట కత్తి తీసుకున్నా దానిమీద నాపేరు చెక్కేశా!"

"అయ్?"

"అయ్! ఇయ్యన్నీ ఒక కారులో యేసుకోనును, కారు తోల్తా తిన్నగా కీల్పాకుకేసి యెళ్ళా. అక్కడ ఒక పెద్ద లచ్చాదికారి మేడుం డది. మిట్టమద్దేన్న వేళ! ఒక్క పిట్టలేదు. గంట సరిగా పన్నెండు గంటల ఒకటిన్నర నిముస మయింది. కారును గోడమీదిగా ఎక్కించి లోప లికి దించా. ముందు పోళిచీలో కారు ఆపి మెట్లెక్కి పైకెళ్ళా. కింది హాలులో లచ్చాది కారి పెళ్ళాం, కూతురూ, కొడుకూ, అల్లుడూ కోడలూ, మనవడూ, మనవరాలూ కూచుని పేకాడుతున్నారు.

"నేను మెట్లెక్కి పైకెళ్ళా. పైన ఎడంచేతి పక్క ఒక పెద్ద గదిలో చిన్నగది ఉండది. చిన్న గదిలో ఒక బుల్లిగది ఉండది. అందులో లచ్చాది కారి కూకుని చుట్ట కాల్చుకుంటున్నాడు. యెనక పాలెళ్ళి యేటకత్తితో మెడమీద ఒక్కటిచ్చు కున్నా. 'సచ్చాన్రో!' అని అరుస్తా లచ్చాదికారి సచ్చిపోయాడు.

"నే దెబ్బయేసేసరికి పన్నెండూ రెండయిం దనుకో. ఆడు ప్యానం యిడిచేసరికి పన్నెండూ రెండున్నరయింది. నేను బూడుసులకి ఖుదర పట్టించి గదంతా చెడతోక్కా. ఆ తరవాత రంగుతీసి శవంనిండా, గదినిండా యేలిముద్దర్లేశా. తరవాత ఓ పదిసిగిరెట్లు ఒకదానికొకటి అంటించి, నుసి గదంతారాల్చి, కాల్చిన ఒక్క అగ్గిపుల్లా, పది పిక్కెలూ కుప్పగా ఒకపక్క పెట్టా."

"భలే క్లూ!" అన్నాను.

"సూడో, ఇదంతా అయేపాటికి పన్నెండూ ఇరవై రెండు ముప్పావయింది. అప్పుడొక్క సావు కేక పెట్టి, బుల్లిగదిలోంచి సిన్నగదిలోకి వచ్చి బుల్లి గదిలోపల గడియపెట్టి, అట్టానే సిన్నగదికీ, పెద్దగదికీ కూడా గడియలుపెట్టి బయటికెళ్ళి పోయా. నేను పెట్టిన కేకకి అందరూ వచ్చారు. తలుపులన్నీ పడదోసుకుని లోపలికెళ్ళితే ఏ ముండదీ? శవం!

"లచ్చాదికారాయె, ఊళ్ళో ఉండే ఏబీసీడీ లందరికీ టెలిఫోను కొట్టారు. డిటెక్టివు లందర్నీ మూకఉమ్మడిగా రమ్మన్నారు. అంతా వచ్చారు. సిగిరెట్లు దమ్ము పీల్చారు. తలా ఓటికూశారు.

"ఇది హత్య అని మరిచిపోతున్నారు,' అని ఒకడూ, 'లచ్చాదికారి అని మరిచిపోకండి' అని ఇంకొకడూ, ఎవరిఇష్టంవచ్చినట్టు వాళ్లు పేలారు. అందరూచేరి చివరికి ఆత్మహత్య అన్నారు. లచ్చారికారే యేటకత్తి తీసుకుని మెడమీద ఒక యేశేసుకున్నాడన్నారు. చెల్లూ!"

"క్లూలో, మాఁవా? నువ్వు చుట్టూతా పారే సిన క్లూలేమయాయి? కత్తిమీద నువ్వు చెక్కిన

పేరు! గదినిండా నీ వేళ్ళ గుర్తులు! అన్నిటికన్నా గొప్ప క్లూ పనిసిగిరెట్టు తుంపులతో బాటు ఒకేఒక అగ్గిపుల్ల! ఇవన్నీ ఏమవుతాయి. అహా ఆకేసు నాకు రాకపోయెనే, మావా. నిన్ను కంబం ఎక్కించుండేవాణ్ణి!"

"అట్టనా, అల్లుడా? నేనంత పిచ్చోణ్ణనుకున్నావా? అసలు కీలకం నేను నీకు చెప్పలేదుగా? వాళ్లు నేను పెట్టిన కేకవిని కిందినించి పరిగెత్తుకొచ్చారుగా. హత్య పన్నెండూ ఇరవై రెండు నిమిషాలకు జరిగిందని అందరూ తప్పుదారిన పడ్డారు. పన్నెండూ రెండున్నరకే హత్య జరిగిందని తెలిస్తే కొంతదోవన పడేవాళ్ళే. అక్కడే పప్పులో కాలేశారు. కేసు యిప్పటం ఇంకా ఆళ్ళ తరమా, ఆళ్ళను పుట్టించిన బ్రెహ్మతరమా!"

"క్లూలు, మావా? క్లూలసంగతి చెప్పవేం!" అన్నాను, ప్రాణం కొట్టుకు పోతూ.

గవరయ్య అటూ ఇటూ చూసి ముందుకు వంగి, "సూడూ, మళ్లా యెక్కడా అనమాక! నేను హత్యజరిగిన గదిలోంచి వచ్చేముందేం జేశా? ననుకున్నా. ఒకవిధమైన గ్యాస్ వదలి మరీవచ్చా!"

"గ్యాసా?"

"గ్యాసు!"

"వాదిత్తే?"

"కులాలూ గిలాలూ పైసలా!"

"పైసలా! మాట్టాడ్డానికీ ల్లేదంటే యేలిముద్దర్లు, సిగరెట్టు పీకెలు, మసి, బురద—అంతా పైసలా. ఒక్కటి కనబడలేదు. ఇంకా నయంగాదూ? శవమన్నా కనబడింది!"

"హత్తెరీ!" అన్నాను." వాండ్రఫుల్! హత్యాశ్చర్యం!"

"నువ్వట్టాటూవాని నాకు తెలీనా? అల్లుడా?" ఈ డిటెక్టివులకందకుండా హత్యచేస్తానని ప్రతిజ్ఞ చేసి నిలబెట్టుకున్నవాణ్ణి! ఏంటనుకున్నావో!... అట్లా యెల్లి—"అంటూ గవరయ్య లేచాడు.

నేను ఆలోచిస్తున్నాను. ఒక విధమైన గ్యాస్, తస్సదియ్యా! ఈ గ్యాస్ అంతకులందరికీ తెలిస్తే మేం డిటెక్టివులం ఏమయ్యేట్టు! ★

---

(8వ పేజీ తరువాయి)

యించడం లేదని, ఈ విషయంలో ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అసెంబ్లీలో అనధికార తీర్మానంపై జరిగిన చర్చలో విమర్శలు వినవచ్చినవి.

ఇలాంటి విషయాలలో కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యం అనడం కంటె, ప్రభుత్వ సిబ్బందిలో, ప్రభుత్వ యంత్రంలో హెచ్చులోపాలు కలవని, చెబితే సబబుగా వుంటుంది: హరిజనులు తమకు ఫలానా భూమి గృహవసతిగా కావాలని అర్జీ పెట్టుకొనడంలోనే వెల్ఫేర్ ఆఫీసర్లు నడిపే నాటకం అంతా ఇంతా కాదు. ఈ పదవులలో వున్న హరిజనులు తమ సాటి హరిజనులకు ఎక్కువ అన్యాయాలు చేస్తున్నారు. హరిజనుల క్షేమానికి కాక తమ స్వార్థానికి, భూస్వాములకు సంబంధించిన తగాదాలు పెరుగుతున్నవి ఇదే అలస్యానికి కారణమౌతున్నవి: ఆ తరువాత ఈ భూములను స్వాధీనం చేసుకొనడానికి చట్టరీత్యా జరగవలసిన తతంగం చాలావుంది. ఆ తతంగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గింపజేయాలనే సంకల్పం అధికారులలోను, మంత్రులలోను వుంది. కాని పనిమాత్రం జరగడం లేదు. పోతే స్వాధీనం చేసుకున్న, మంజూరైన భూములలో కూడా పాకల్లు వేసుకోవలసిన నిబంధనలు హరిజనుల స్తోమతను, శక్తిని మించి వున్నవి. వానిని కూడా సడలించినప్పుడు కాని హరిజనులకు ప్రభుత్వం సమకూర్చే గృహవసతి త్వరితంగా సమకూరదు.

కేవలం ప్రభుత్వవల్లనే హరిజనులకు గృహవసతి పూర్తిగా సమకూరటం అనేది అసంభవం. అసాధ్యం. తమిళనాడులోవలె, భూవసతిలేని పాలేర్లకు, వంశపారంపర్యంగా కొన్ని కుటుంబాలకు కూలీలుగా కౌలుదార్లుగా పనిచేసేవారికి ఏదో ఒక రకమైన గృహవసతిని సమకూర్చవలసిన బాధ్యత భూస్వామిదిగా చేయాలి. పరిశ్రమలలో కార్మికులకు గృహవసతికి నిబంధన చేసినట్టుగానే, కనీసం పెద్ద భూస్వాముల విషయంలో నైనా వారి వ్యవసాయ కూలీలకు తల దాచుకొనే చోటును చూపేటట్టు చేస్తే హరిజన గృహవసతి సమస్య మరింత త్వరితంగా పరిష్కారం కాగలదేమో.

—"గౌరీశంకర్"

Source: Press Academy Website, Telugu Swatantra Magazine, AUG 1956

Disclaimer: This SELECTIVE topic/article/write-up of Sri T V Sankaram (Ko.Ku gaaru) is nostalgic. It has been posted here to increase the availability of some rare, forgotten and precious material for appreciation by a wider audience.

No intention what so ever of copy right violation is involved.

Request for removal of any copyrighted material, by the owner, will be promptly complied with due apologies.

Maganti Vamsi Mohan
http://www.maganti.org/